పత్రికా ప్రకటన - 1

# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వం

తేదిః 14.08.2014

భారతీయ సంస్కృతీ, వారసత్వం, సాంప్రదాయాలను పెంపొందించేందుకు తెలంగాణలో స్వామి నారాయణ్ గురుకుల్ యూనివర్సిటీ స్థాపించడానికి ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు ప్రకటించారు.

సచివాలయంలో గురువారం ముఖ్యమంత్రిని డిల్లిలో అక్షరధామం నిర్వహిస్తున్న స్వామి నారాయణ్ గురుకుల్ అంతర్జాతీయ విద్యా సంస్థల ప్రతినిధులు దేవి ప్రసాద్ స్వామి, సర్వ మంగళ స్వామి, నిశ్చల స్వామి కలుసుకున్నారు. దేశ వ్యాప్తంగా అయిదు రాష్ట్రాలతో పాటు ఆమెరికా లాంటి దేశాలతో కలుపుకుని తమ గ్రూపు 30 విద్యా సంస్థలను నడుపుతోందని చెప్పారు. తెలంగాణలో గురుకుల్ యూనివర్సిటీ స్థాపించాలని భావిస్తున్నట్లు చెప్పారు. ఇందుకోసం అవసరమైన స్థలాన్ని కేటాయించాలని కోరారు. హైదరాబాద్‌లో ఇప్పటికే అనేక విద్యా సంస్థలు, వ్యాపార వాణిజ్య సంస్థలు, పరిశ్రమలు వున్నాయని, కొత్తగా వచ్చే యూనివర్సిటీని మరో అనువైన చోట పెట్టుకుంటే బాగుంటుందని ముఖ్యమంత్రి వారికి చెప్పారు. సరైన స్థలాన్ని తామే ఎంపిక చేస్తామని కూడా ముఖ్యమంత్రి వారికి హామినిచ్చారు. హైదరాబాద్‌లో నేత్ర వైద్య సంస్థను కూడా ఎర్పాటు చేయాలని సంస్థ ప్రతినిధులు తమ ఆకాంక్షను వ్యక్తం చేయగా ముఖ్యమంత్రి వారికి అండగా వుంటామని వెల్లడించారు. త్వరలోనే డిల్లిలోని అక్షరధామం సందర్శిస్తానని చెప్పారు.

ఈ సమావేశంలో మంత్రి తన్నీరు హరీష్ రావు, డిప్యూటి స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారుడు కెవి.రమణాచారి, సిఎంఒ ముఖ్య కార్యదర్శి ఎస్.నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

------------------------------------------------------------

**సిపిఆర్ఒ టు సిఎం**